మంగళవారం | జూలై | 29 | 2008 | www.sakshi.com 31

బిజినెస్ సాక్షి

# భారీగా పెరిగిన ల్యాంకో గ్లోబల్ రాబడి

| | క్యూ$_1$ (09) | క్యూ$_1$ ('08) |
|---|---|---|
| రాబడి | 89 | 43.8 |
| నికర లాభం | 13.23 | 4.36 |

(రూ. కోట్లలో)



బిజినెస్ బ్యూరో, న్యూస్‌లైన్:

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2008-09) తొలి త్రైమాసికానికి హైదరాబాద్ కంపెనీ ల్యాంకో గ్లోబల్ సిస్టమ్స్ ప్రోత్సాహకరమైన ఫలితాలను ప్రకటించింది. జూన్ 20తో ముగిసిన మూడు నెలల కాలానికి కంపెనీ నికరలాభం అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే రూ. 4.36 కోట్ల నుంచి 203 శాతం పెరిగి రూ.13.23 కోట్లకు చేరుకుంది. ఇదే కాలానికి కంపెనీ టర్నోవర్ రూ.43.8 కోట్ల నుంచి 103 శాతం వృద్ధి చెంది రూ.89 కోట్లకు చేరుకుంది. గడచిన ఆర్థిక సంవత్సరంలో తాము చేపట్టిన విస్తరణ ప్రణాళికలే ప్రస్తుత ఆకర్షణీయ ఫలితాలకు ప్రధాన కారణమని కంపెనీ సీఈఓ ఆనంద్ స్వరూప్ అభిప్రాయపడ్డారు. మార్చితో ముగిసిన 2007-08 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ బోర్డు తన వాటాదార్లకు 10 శాతం డివిడెండ్‌ను ప్రకటించింది.

HYDERABAD
THE HINDU • BUSINESS LINE
TUESDAY, JULY 29, 2008

# Lanco Global net at Rs 13 cr

*Hyderabad, July 28*

Lanco Global Systems recorded total income of Rs 89.02 crore and a profit of Rs 13.22 crore for the quarter ended June 30, 2008 as against total income of Rs.43.83 crore and profit of Rs. 4.35 core for the corresponding quarter last year. The board recommended a dividend of 10 per cent for 2007-2008. Last fiscal, the company closed with revenues of Rs 277.42 crore and profit of Rs 34.30 crore. – **Our Bureau**

మంగళవారం జులై 29, 2008 ఈనాడు

# ల్యాంకో గ్లోబల్ సిస్టమ్స్ నికర లాభంలో 203% వృద్ధి

హైదరాబాద్, న్యూస్‌టుడే: ల్యాంకో గ్లోబల్ సిస్టమ్స్ లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల కాలానికి ఆదాయంలో 103 శాతం వృద్ధిని, నికర లాభంలో 203 శాతం వృద్ధిని నమోదు చేసింది. త్రైమాసికాదాయం రూ.89 కోట్లు కాగా, దీనిపై రూ.13.23 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.43.8 కోట్లు, నికరలాభం రూ.4.36 కోట్లు మాత్రమే. లాభదాయకతపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్లు కంపెనీ డైరెక్టర్, సీఈఓ ఆనంద్ స్వరూప్ చెప్పారు. ల్యాంకో గ్లోబల్ సిస్టమ్స్ ఛైర్మన్‌గా కె.తేజేష్, ఛైర్మన్‌గా కె.వెంకట్, వైస్ ఛైర్మన్ అండ్ ఎమ్‌డీగా రావు కరుసాల కొత్తగా బాధ్యతలు చేపట్టారు. గత ఆర్థిక సంవత్సరంలో(2007-08) కంపెనీ ఆదాయం రూ.277.42 కోట్లు, నికరలాభం రూ.34.30 కోట్లు ఉన్నాయి. 2007-08 సంవత్సరానికి 10 శాతం డివిడెండ్ చెల్లించాలని కంపెనీ డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది.